## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 259 | శనివారం, ఏప్రిల్ 19, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి

న్యూఢిల్లీ: కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విన్నవించారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఒక లేఖ రాశారు రాహుల్ గాంధీ. విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పడాలంటే ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలని, దీనిలో భాగంగా కర్ణాటకలో రోహిత్ వేముల పేరుతో ఒక చట్టాన్ని చేసి దాన్ని అమలు చేయాలని రాహుల్ కోరారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ సైతం కుల వివక్షను ఎదుర్కోన్నారనే విషయాన్ని రాహుల్ ఇక్కడ ప్రస్తావించారు. ఆ సమయంలోనే కాదు.. నేటికీ ఇంకా కుల వివక్ష ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని సిద్ధరామయ్యను కోరారు. ఈ చట్టం చేయడానికి సిద్ధరామయ్య అంగీకరించి అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏ స్థాయిలో విద్యార్థి అయినా కుల వివక్షకు గురైతే అది నిజంగా సిగ్గు చేటన్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీ కులాలు ఈ తరహా కుల వివక్షను ఎదుర్కోనే వారిలో ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రధానంగా విద్యాస్థాయిలోనే ఈ కుల వివక్షకు గురి కావడం అధికంగా ఉందన్నారు. నవనాగరిక సమాజంలో ఇప్పటికే లక్షల మంది కుల వివక్ష బారిన పడుతున్నారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న రోహిత్ వేముల అనే విద్యార్థి ఇక్కడ కులం పేరుతో హత్య చేయబడ్డాడని రాహుల్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రోహిత్ వేముల.. 2016లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. హెచ్‌సీయూ విద్యార్థి అయిన రోహిత్ వేముల.. వేధింపులు కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో ఆ సమయంలో దళిత సంఘాలు ఉద్యమించాయి.

# పెట్టుబడులు రూ.11,062 కోట్లు

**హైదరాబాద్‌లో రూ. 10,500 కోట్లతో 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్**

**సంయుక్తంగా ఏర్పాటుకు ముందుకొచ్చిన దిగ్గజ సంస్థ ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్**

**టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం**

**రుద్రారంలో తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ట్రాన్స్‌ఫార్మర్ల పరిశ్రమ విస్తరణ బాట**

**రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం.. ప్రభుత్వంతో ఎంఓయూ**



హైదరాబాద్: జపాన్ పర్యటనలో తెలంగాణ బృందం శుక్రవారం రూ. 11,062 కోట్ల భారీ పెట్టుబడులు సాధించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థ ఎన్‌టీటీ డేటాతోపాటు ఏఐ%-%ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో రూ. 10,500 కోట్లతో 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. శుక్రవారం టోక్యోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, ఆయా సంస్థల ప్రతినిధుల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్

(మిగతా 2వ పేజీలో)



## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

**ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర**

**ఒక్కో నెల ఒక్కో థీమ్**

**ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి

(మిగతా 2వ పేజీలో)



## నక్సలిజం నిర్మూలనలో వెన్నెముక సీఆర్‌పీఎఫ్

**::: హెూం మంత్రి అమిత్ షా వెల్లడి**

నీముచ్/జైపూర్: 2026 మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలనే లక్ష్యానికి కేంద్ర రిజర్వు పోలీస్ దళం(సీఆర్‌పీఎఫ్) వెన్నెముకగా ఉందని హెూం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్ 86వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. నేపాల్‌లోని పశుపతినాథ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వరకు వామపక్ష తీవ్రవాదాన్ని విస్తరింపజేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నక్సలైట్లను ప్రస్తుతం దేశంలోని కేవలం 4 జిల్లాలకే పరిమితం చేయగలిగామన్నారు. దేశంలోని నక్సలిజం నిర్మూలనలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు(సీఏపీఎఫ్), సీఆర్‌పీఎఫ్ ముఖ్యంగా అందులోని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో 400కు పైగా శిబిరాలను ఏర్పాటు చేసుకుని సీఆర్‌పీఎఫ్ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతోందని

(మిగతా 2వ పేజీలో)

## నేటి నుంచి ఈఏపీ సెట్ హాల్‌టికెట్లు

**అగ్రి, ఫార్మా హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం**

**22 నుంచి ఇంజనీరింగ్ సెట్ హాల్ టికెట్లు**

**ఈనెల 29 నుంచి మే 4 వరకు ఆన్‌లైన్ పరీక్ష**

**కీపై అభ్యంతరం లేవనెత్తాలంటే ఒక్కో ప్రశ్నకు రూ.500**

**సెట్ కన్వీనర్, కో కన్వీనర్ దీన్‌కుమార్, విజయకుమార్‌రెడ్డి**



హైదరాబాద్: రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీ సెట్)కు అన్ని ఏర్పాట్లు చేసినట్టు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దీన్‌కుమార్, కో-కన్వీనర్ డాక్టర్ కె విజయకుమార్‌రెడ్డి తెలిపారు. అగ్రి, ఫార్మా సెట్ హాల్ టికెట్లను శనివారం (19వ తేదీ) నుంచి, ఇంజనీరింగ్ సెట్ హాల్ టికెట్లను ఈ నెల 22 నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. ఈ నెల 29 నుంచి మే 4వ తేదీ వరకు ఈఏపీ సెట్ పరీక్షలు

(మిగతా 2వ పేజీలో)



## మహిళాశక్తే తెలంగాణను నడిపిస్తది.. : కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18 : రేపటి తెలంగాణ కోసం మహిళా నాయకత్వాన్ని సిద్ధం చేద్దామని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. మహిళల్లో నాయకత్వ పటిమను పెంపొందించి.. తెలంగాణ భవిష్యత్తు తరాలు సుభిక్షంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకునే గురుతర పాత్ర పోషించేందుకు బీఆర్‌ఎస్ సిద్ధం కావాలని చెప్పారు. ఇంటర్ విద్యార్థిని స్థాయి నుంచి సమాజంలోని అన్ని రంగాలు, అన్నివర్గాలకు చెందిన మహిళలతో వచ్చే నెలలో తెలంగాణ భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎలతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలోని విద్యార్థులు, వివిధ రంగాల మహిళలను సమీకరించి వారిలో సమరశీలత, చైతన్యాన్ని పాదుకొల్పి తద్వారా తెలంగాణలో శాశ్వత మహిళాశక్తిని రూపొందించేందుకు తెలంగాణ భవన్ వేదిక కాబోతున్నదని చెప్పారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ, శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కోసం మహిళలను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. మహిళల మనసులో తెలంగాణ భావనను పాదుకొల్పితే ఆ భావన కుటుంబానికి, సమాజానికి వ్యాపిస్తుందని, అది తరతరాలు తెలంగాణను సుభిక్షంగా, శ్రేయస్కరంగా ఉంచుతుందని ఆకాంక్షించారు. ఎల్కతుర్తి సభలో మహిళల కోసం చేయాల్సిన

(మిగతా 2వ పేజీలో)

# పెట్టుబడులు రూ.11,062 కోట్లు



అలోక్ బాజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ శరద్ సంఘీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టోక్యో హెడ్ క్వార్టర్స్‌గా కార్యకలాపాలు సాగిస్తున్న ఎన్‌టీటీ డేటా.. 50కిపైగా దేశాల్లో 1,93,000 మంది ఉద్యోగులతో ప్రపంచంలోని టాప్%-%3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా ఉంది. హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూర్చనుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దేశంలో తెలంగాణను ఏఐ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుందని పేర్కొంది. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్ (ఈఎస్‌జీ) ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు సీఎంవో వర్గాలు తెలిపాయి. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యాసంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందించనుందని.. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదపడుతుందని వివరించాయి. హైదరాబాద్ శివార్లలోని రుద్రారంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల పరిశ్రమను విస్తరించేందుకు తోషిబా అనుబంధ సంస్థ ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీటీడీఐ) ముందుకొచ్చింది. రూ. 562 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు సీఎం సమక్షంలో అవగాహన ఒప్పందం చేసుకుంది. రుద్రారంలో సర్జ్ అరెస్టర్స్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించనున్నట్లు టీటీడీఐ సీఎండీ హిరోషి ఫురుటా సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ఇప్పటికే రెండు పరిశ్రమలకు తోడుగా అదనంగా ఇది మూడో పరిశ్రమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీటీడీఐ సీఎండీ హిరోషి ఫురుటా పాల్గొన్నారు.

### తెలంగాణ పారిశ్రామిక విధానాలతోనే భారీ పెట్టుబడులు: సీఎం రేవంత్

తెలంగాణ భారీ పెట్టుబడులను సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని వ్యాఖ్యానించారు.

### రాష్ట్రంలో పెట్టుబడి పెట్టండి.. జపాన్ పారిశ్రామికవేత్తలతో సీఎం

తెలంగాణ కొత్త రాష్ట్రమైనా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని.. తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మరింత ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన టోక్యోలో జరిగిన 'ఇండియా%-%జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్ షో'లో 150 మంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. 'టోక్యో గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణగల వారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన నిపుణులు, స్థిరమైన విధానాలను తమ ప్రజాప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహనాలు, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న సానుకూలతలను వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఆ తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

### రాష్ట్ర పారిశ్రామిక విధానాలతోనే భారీ పెట్టుబడులు

తెలంగాణ భారీ పెట్టుబడులను సాధించడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని వ్యాఖ్యానించారు.

# మహిళాశక్తే తెలంగాణను నడిపిస్తది.. : కేసీఆర్

ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్యనాయకులతో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో మహిళా ప్రతినిధులతో కేసీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాసర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్ కుమార్, జీవన్‌రెడ్డి, చంద్రావతి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, టీఎస్పీఎస్ మాజీ సభ్యుడు సుమిత్రానంద తనోబా, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్, పార్టీ సీనియర్ నేత కల్వకుంట్ల వంశీధర్‌రావు, జాగృతి నేతలు నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళాభ్యుదయానికి పార్టీ పరంగా చేపట్టబోయే కార్యాచరణపై ఎమ్మెల్సీ కవిత సారథ్యంలోని మహిళా బృందానికి పార్టీ అధినేత కేసీఆర్ పలు సూచనలు చేశారు. భవిష్యత్తు కార్యాచరణపై తీసుకోవాల్సిన చర్యలను ఉద్బోధించారు. తెలంగాణ భవిష్యత్తు రాజకీయ అవసరాలకు మహిళా శక్తిని సన్నద్ధం చేయాలని చెప్పారు. సమాజానికి మహిళే మూలకేంద్రమని కేసీఆర్ స్పష్టంచేశారు. ఇంటిని నడిపే మహిళకు సమాజాన్ని నడిపే శక్తి ఉంటుందని చెప్పారు. అటువంటి మహిళలు సమాజసేవలో, రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అంకాపూర్, ముక్రా(కే) వంటి గ్రామాలు మహిళల చేతిలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఉదంతాలు కండ్లముందున్నాయని, పార్టీ నాయకత్వం అందించిన పదవులతో మహిళలు రాజకీయాల్లో రాణించి ఆదర్శంగా నిలిచిన సందర్భాలను ఉదహరించారు.

### మహిళల్లో తెలంగాణ భావన పాదుకొల్పాలి

ఎవరికి ఇష్టమున్నా, లేకున్నా భవిష్యత్తు రాజకీయాల్లో మహిళా శక్తి పెరగటం అనివార్య పరిణామమని కేసీఆర్ తేల్చిచెప్పారు. 'ఒకప్పుడు మహిళల్లో అక్షరాస్యత శాతం తక్కువ ఉండేది. కానీ, పరిస్థితులు మారిపోయినయి. మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో వారి శక్తిని చాటుకుంటున్నరు. వారిలో స్వావలంబన పెరిగింది. స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే వాతావరణం ఏర్పడుతున్నది. ఇలాంటి తరుణంలో మరింత చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తరు' అని తెలిపారు. 'భవిష్యత్తు రాజకీయ అవసరాలకు మహిళా శక్తిని సన్నద్ధం చేయటమే కాదు.. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ మహిళల చేతిలోనే సురక్షితంగా ఉంటుంది' అని స్పష్టం చేశారు.

### వచ్చే నెలలో విస్తృతస్థాయి సమావేశం

ఇంటర్ స్థాయి నుంచి విద్యార్థినులు, ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళా సాహితీవేత్తలు, క్రీడాకారులు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను భాగస్వాములను చేసేందుకు వచ్చేనెల (మే)లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని కేసీఆర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ కవిత సారథ్యంలోని మహిళా ప్రతినిధి బృందం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఐదారు బృందాలుగా కోర్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కోర్ గ్రూప్ అన్ని జిల్లాల పర్యటన చేయాలని చెప్పారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా వివిధ రంగాలు, వర్గాల్లో ఉన్న మహిళల సమగ్ర డాటా సేకరించాలని తెలిపారు. బహిరంగ సభ తర్వాత మహిళాశక్తిని సమీకరించే కార్యాచరణపై దృష్టిసారిస్తామన్నారు. దేశంలో మరే రాజకీయ పార్టీకి లేనంత అత్యుత్తమ మహిళాశక్తి బీఆర్ఎస్‌కు ఉందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా అది మరింత ద్విగుణీకృతం కావాలని చెప్పారు. పార్టీ పరంగా మహిళా విభాగం ఉన్నదని, ఆ విభాగం కింద మహిళా సైన్యాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామగ్రామాన విస్తరించాలని తెలిపారు. పట్టణాలు, వార్డులు, గ్రామీణ స్థాయిలో బీఆర్ఎస్ మహి ళా ప్రతినిధి ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌వేదికగా ఉద్యమ సమయంలో విద్యార్థి సేనను తయారుచేశామని, తెలంగాణ సోయిని, స్పృహను నరనరాన జీర్ణించుకున్న యువకులు ఎంతోమంది నాయకులుగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలు కేం ద్రంగా పార్టీ, ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి వంటి అనేక కార్యక్రమాలను రూపొందించి అద్భుతంగా ముందుకు పోయామని గుర్తుచేశారు.మహిళలు రాజకీయాల్లోకి వస్తే తిరుగుండదు ప్రపంచవ్యాప్తంగా పురుషాధిక్యత ఉన్నదని, మహిళలను చిన్నచూపు చూడటం కొనసాగుతున్నదని, బ్రిటన్ లాంటి దేశంలోనూ 1918 వరకు మహిళలకు ఓటు హక్కు లేదని కేసీఆర్ గుర్తుచేశారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి, స్పీకర్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఇలా అనేక రంగాల్లో మహిళలను ఆదరించటంలో భారత దేశ సమాజమే ముందున్నదని తెలిపారు. రేపటి రోజున అది మరింత ఉధృతం కాబోతున్నదని ఉద్బోధించారు. రాజకీయంగా, సామాజికంగా మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం, బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో కులాలు, మతాల ఆధారంగా రాజకీయాల్లో గెలుపోటములు ఉండవని, కేవలం పనిచేసేవాళ్లకే ప్రజలు పట్టం కడతారని, కులమతాల ప్రభావం తగ్గి అద్భుతంగా పనిచేసే మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని తెలిపారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారికి తిరుగుండదని స్పష్టంచేశారు.

### కొత్తనాయకత్వం ఎదగాలి

సమాజంలో మహిళా నాయకత్వం ఎదగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. మహిళా రిజర్వేషన్ వల్ల అధికారంలోకి వచ్చినా వారు ఆ అధికారాన్ని సంపూర్ణంగా వినియోగించలేకపోవటం లోపం గా కనిపిస్తున్నదని, దాన్ని అధిగమించాల్సిన అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. 'ఒకచోట రిజర్వేషన్ మహిళలకు ఇస్తే.. అక్కడ మహిళలు అందుబాటులో లేకపోవటం వల్ల అక్కడున్న రాజకీయ నాయకుడి భార్యనే సహజంగా అభ్యర్థి అవుతున్నది. మహిళా రిజర్వేషన్ కల్పించటం అంటే ఇది కాదు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మరో కుటుంబం నుంచి మహిళ రావాలి. అంతటి మహిళా శక్తిని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది' అని కేసీఆర్ స్పష్టంచేశారు. రాజకీయాల్లో మహిళలు ముందుకెళ్లేలా అస్త్రశస్త్రాలు అందించటమే బీఆర్ఎస్ ధ్యేయమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అమలైతే ఒక్క బీఆర్ఎస్ తరఫునే ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు 60 మం ది అవసరమవుతారని, అలా ప్రతి పార్టీ లో పోటీ చేసే మహిళలు ఎక్కడున్నారని? ప్రశ్నించారు. తాను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు యూపీఏ పక్షాలైన మాజీ సోషలిస్ట్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించాయని, ఆ సమయంలో 'ఉన్న సీట్లలో 1/3 ఇవ్వాలంటే ఎవరూ ఒప్పుకోరు.. అదనంగా మూడోవంతు పెంచి ఆ సీట్లను మహిళలకు ఇస్తే ఏ సమస్యా ఉండదు' అని నాటి యూపీఏ చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.



## రాణా ప్రతాప్, శివాజీ మన హీరోలు..

# ఔరంగజేబ్ కాదు: రాజ్‌నాథ్

ఛత్రపతి శంభాజీ నగర్: రాణా ప్రతాప్ సింగ్, ఛత్రపతి శివాజీ మహారాజ్‌లు మన జాతి హీరోలని, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ కాదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మేవాడ్ పాలకుడు మహారాణా ప్రతాప్ విగ్రహాన్ని శుక్రవారం ఛత్రపతి శంభాజీ నగర్‌లో ఆయన ఆవిష్కరించారు. జౌరంగజేబ్, బాబర్‌లను శ్లాఘించడం దేశంలోని ముస్లింలను అగౌరవపర్చడమే అవుతుందని చెప్పారు. 'ధైర్యసాహసాలు, దేశ భక్తికి ప్రతిరూపం మహారాణా ప్రతాప్..ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ముఖ్యంగా గెరిల్లా యుద్ధతంత్రంలో ఆయనే స్ఫూర్తి'అని రాజ్‌నాథ్ తెలిపారు. ఔరంగజేబ్‌ను పొడిగేవారు అతడి గురించి పండిట్ నెహ్రూ ఏం రాశారో తెలుసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యానంతరం వామపక్ష అనుకూల భావాలు కలిగిన కొందరు చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీలకు తగు ప్రాధాన్యం ఇవ్వలేదు సరికదా, ఔరంగజేబ్‌ను కీర్తించారని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని మతాలను గౌరవిస్తూ ఉపనిషత్తులను అనువదించిన దారా షికోను ఔరంగజేబ్ చంపించాడన్నారు. మొఘలులతో జరిగిన మల్దిఘాటి యుద్ధంలో రాణా ప్రతాప్ సైన్యాధికారి హకీంఖాన్ సూరి ప్రాణత్యాగం చేశాడని చరిత్రను మంత్రి గుర్తు చేశారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# నక్సలిజం నిర్మూలనలో వెన్నెముక సీఆర్‌పీఎఫ్

వివరించారు. కశ్మీర్‌లో ఉగ్రవాదంపై, ఈశాన్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, మావోయిస్టులను నాలుగు జిల్లాలకు పరిమితం చేయడం ద్వారా జాతి భద్రతలో సీఆర్‌పీఎఫ్ సేవలు నిరుపమానంగా మారాయని అమిత్ చెప్పారు. ధైర్యసాహసాలకు మారుపేరైన కోబ్రా కమాండోల పేరు వింటేనే నేడు కాకలు తీరిన నక్సలైట్లు సైతం వణికిపోతున్నారని ఆయన తెలిపారు. బ్రిటిష్ పాలనలో 1939లో 'క్రౌన్ రిప్రజెంటేటివ్ పోలీస్'గా ఏర్పడిన ఈ బలగాల పేరును 1949లో హోం మంత్రి సర్దార్ పటేల్ హయాంలో సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్‌గా మార్చారు.

### 2047 కల్లా మనమే నంబర్ వన్

దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకునే 2047 నాటికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అన్ని రంగాల్లో ప్రపంచంలోనే అగ్ర స్థానంలో నిలుస్తామని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పటికే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిలిచిందన్నారు. మరికొద్ది సంవత్సరాల్లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాజస్తాన్‌లోని సిరోహిలో బ్రహ్మ కుమారీస్ సంస్థలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. 'సాయుధ బలగాల త్యాగాలు, అంకితభావం, బలిదానాల ఫలితంగాదేశ ప్రజలు సురక్షితంగా ఉన్నారు. అత్యంత కఠినమైన పరిస్థితులను తట్టుకుంటూ వారు తమ జీవితాల్లోని అమూల్యమైన కాలాన్ని దేశ సరిహద్దులను కాపాడటానికి అంకితం చేస్తున్నారు' అని కొనియాడారు.

# నేటి నుంచి ఈఏపీ సెట్ హాల్‌టికెట్లు

జరుగనున్నాయి. ఈ పరీక్షల ఏర్పాట్లను జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో దీన్‌కుమార్ వివరించారు.

### ఒక్క నిమిషం నిబంధన అమలు

హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, దీని ద్వారా పరీక్ష కేంద్రాన్ని తేలికగా తెలుసుకోవచ్చని దీన్‌కుమార్, విజయకుమార్‌రెడ్డి తెలిపారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. మొత్తం 16 జోన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) జరుగుతుందని, ఇందులో నాలుగు జోన్లు హైదరాబాద్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. అగ్రి, ఫార్మాకు 112, ఇంజనీరింగ్‌కు 124 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన ట్లు వివరించారు. పరీక్ష కేంద్రం లోపలికి 90 నిమి షాల ముందే అనుమతిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,19,420.. అగ్రి, ఫార్మాకు 86,101, రెండు విభాగాలకు కలిపి 253 దరఖాస్తులు వచ్చాయని విజయకుమార్ రెడ్డి వెల్లడించారు. మీడియా సమావేశంలో జెఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి కిషన్‌కుమార్‌రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వీటిని మరిచిపోవద్దు

పరీక్ష కేంద్రం లొకేషన్‌ను హాల్ టికెట్‌పై ముద్రించిన క్యూఆర్ కోడ్ ద్వారా ముందే గుర్తించవచ్చు. ఉదయం సెషన్‌కు 7.30 గంటలకు, సాయంత్రం సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారు కాబట్టి విద్యార్థులు చేతులకు మెహందీ, టాటూలు, ఇంకు వేసుకోకూడదు. పరీక్ష కేంద్రంలోకి బాల్ పాయింట్ పెన్, పెన్సిల్, హాల్ టిక్కెట్, ఐడీ ప్రూఫ్ మాత్రమే అనుమతిస్తారు. క్యాలిక్యులేటర్, సెల్‌ఫోన్, రిస్ట్‌వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరు. ద్విభాషలో ఉండే ప్రశ్నలు ట్రాన్స్‌లేషన్‌లో తేడా వస్తే, ఇంగ్లిష్‌లోని ప్రశ్ననే ప్రామాణికంగా తీసుకుంటారు. పరీక్ష తర్వాత విడుదల చేసే ప్రాథమిక కీపై అభ్యంతరాలు లేవనెత్తాలంటే ప్రతి ప్రశ్నకు రూ.500 చెల్లించాలి. ఆ ప్రశ్నలో తప్పులుంటే ఈ మొత్తాన్ని ఏడు రోజుల్లో తిరిగి ఇచ్చేస్తారు. లేని పక్షంలో ఆ డబ్బు తిరిగి రాదు. నిరాధార అభ్యంతరాలను అదుపు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# జేఈఈ మెయిన్‌లో తెలుగు తేజాలు

## 100 పర్సంటైల్ సాధించిన టాప్ 24లో నలుగురు మనోళ్లే



హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (జేఈఈ మెయిన్)లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 24 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా వారిలో నలుగురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. తెలంగాణకు చెందిన హర్ష్ ఎ. గుప్తా, వంగల అజయ్‌రెడ్డి, బనిబ్రత మజీతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 పర్సంటైల్ సాధించారు. అలాగే టాప్%-%100 ర్యాంకుల్లో 15 మంది తెలుగు విద్యార్థులు ఉన్నారు. 99 పర్సంటైల్‌లో వంద మందికిపైగా చోటు సాధించారు. జేఈఈ మెయిన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం అర్ధరాత్రి విడుదల చేసింది. రాజస్తాన్‌కు చెందిన ఎండీ అనాస్, ఆయుష్ సింగల్ తొలి రెండు ర్యాంకులు సాధించారు. జేఈఈ మొదటి విడత పరీక్ష జనవరిలో జరిగింది. రెండో సెషన్‌ను ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో నిర్వహించారు. దేశవ్యాప్తంగా 10,61,849 మంది ఈ పరీక్షకు రిజిస్టర్ చేసుకున్నారు. వారిలో 9,92,350 మంది పరీక్ష రాశారు. తెలుగు రాష్ట్రాల నుంచి 2 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. జేఈఈ మొదటి, రెండో విడత పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకొని ర్యాంకులు ప్రకటించారు. వాటి ల్లో 2.50 లక్షల మందిని అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేశారు. ఈ పరీక్షకు ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. మే 2న పరీక్ష ఉంటుంది.

# పోలీసులకు రిప్.. 24 గంటల కాకనే అరెస్ట్ ఎలా చేస్తారు..?

**వేటగాళ్ల ఉచ్చులో చిరుత పులి మృతిపై విచారణకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న పొన్నేటి పాలెం గ్రామస్తులు**

**మా వాళ్లు తప్పు చేయలేదని భగవద్గీత మీద ప్రమాణం చేస్తా మీరు చేయగలరా..?**

**అధికారుల నిర్లక్ష్యంతో చిరుత పులి చనిపోతే అమాయక రైతులను అరెస్టు చేయడం తగునా..?**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించండి**

**అమాయకులను బలి చేయవద్దు.. నిజమైన నేరస్తులను అరెస్టు చేయండి**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్ ఏప్రిల్ 19 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గంలో జరిగిన చిరుత పులి ఘటనరాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి మండలంలోని పొన్నేటి పాలెం పంచాయతీలో మంగళవారం వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుని బుధవారం మృతి చెందిన చిరుత పులి చనిపోయింది పాఠకులకు తెలిసిందే. సంఘటన స్థలానికి శుక్రవారం ఉదయం రాష్ట్ర అటవీ శాఖ పిసిసి చీఫ్ చలపతిరావు, చీఫ్ కన్వేజ్ లెటర్ సెల్వం, పోలీసులు కొన్నేటి పాలెం చేరుకుని సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తిరుగు ప్రయాణమే మదనపల్లికి వస్తుండగా పొన్నేటి పాళ్యంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇప్పటికే అరెస్టై సబ్ జైల్లో ఉన్న వెంకటరమణారెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, గంగాధర్ ల కుటుంబ సభ్యులు అధికారుల కాన్వాయ్ ని అడ్డుకొని నిరసన తెలిపారు.. రిప్ ఫార్ పోలీస్... వుయ్ వాంట్ జస్టిస్.. అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలంటూ నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. గ్రామ ప్రజల తోపులాటతో పోలీసులు కల్పించుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది...

# క్రీడలు మానసిక ఉల్లాసం తోపాటు శరీర దృఢత్వాన్ని కలిగిస్తాయి

**క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి**

**టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**





రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వాన్ని కలుగజేస్తాయని క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నూలివీడులో నూలివీడు క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని మంచి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఆటల పోటీలలో ఓడిన వారు నిత్సాహం చెందకుండా వచ్చే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు నూలువీడు గ్రామ ప్రజలు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఈ ఎల్ సి ముటుకూరు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలు





జనసముద్రంన్యూస్, ఏప్రిల్18, దుర్గి.ఈ లోకంలో సమస్త మానవాళి చేసిన పాపములు కోసం ప్రభువు శిలువపై పలికిన అద్భుతమైన ఏడు మాటలు తో పాటు ప్రాణాలర్పించి ఆయన చేసిన త్యాగం సిలువలో ఆయన చూపిన ప్రేమకు గుర్తుగా క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకుంటారని వెస్ట్ గుంటూరు సినడు ఎక్స్ యాక్టింగ్ బిషప్, ముటుకూరు ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తులూధరన్ దేవాలయం పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం అన్నారు. అనంతరం ఆయన అందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ఏసుక్రీస్తు ప్రభువు వారు చూపిన ప్రేమలో నడవాలన్నారు.దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ చర్చి డెలిగేట్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు వారు శిలువలో పలికిన ఏడు మాటలలో రెండవ మాట పరిశుద్ధ గ్రంథంలో లూకా సువార్త 23వ అధ్యాయము 43 వచనంలో అందుకు ఆయన వానితో నేడు నువ్వు నాతో కూడా పరదైసులో ఉంది అని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననేను. ఈమాటను వివరిస్తూ శిలువలో దొంగకు రక్షణ కలిగిందని ఎంత ఘోర పాపి అయినా సరే తన తప్పులు తెలుసుకొని కప్పుకొనక క్రీస్తు దగ్గర ఒప్పుకొని పశ్చాత్తాపం కలిగి క్షమించమని అడిగినట్లయితే ఆయన తప్పకుండా క్షమించే దేవుడని, అలాగున శిలువలో దొంగకు కలిగిన రక్షణ మనందరికీ దయ చేస్తాడని తెలియజేశారు. అనంతరం ఏసుక్రీస్తు ప్రభువు వారు శిలువలో పలికిన ఏడు మాటలను ఏడు మంది వివరించటం జరిగింది.ది.18-04-2025 శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నందు గల ఆంధ్ర ఇవాంజలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు గుడ్ ఫ్రైడే వేడుకలు సంఘస్తులు ,విశ్వాసులు భక్తిశ్రద్ధలతో పాటలతో దేవుని ఘనంగా ఆరాధిస్తూ ప్రార్థనలు చేశారు . అనంతరం ఏసుక్రీస్తు ప్రభువుల వారు సిలువలో పలికిన ఏడు మాటలను వివరించటం జరిగింది.ప్రార్థన అనంతరం ప్రభువుల వారి ప్రేమకు గుర్తుగా రొట్టెలను పానకాలన పంపిణీ చేశారు.కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం ,పాస్టర్ మరియమ్మ,పాస్టర్ రెవరెండ్ మాచర్ల జాన్ మోజెస్దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు ఏ ఈ ఎల్ సి మాజీ చర్చి డెలిగేట్ కుక్కమూడి ప్రసాద్ ప్రస్తుత చర్చి డెలికేట్ మాచర్ల దేవదానం, ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల సామేలు,పిసీసీ మెంబర్స్, సంఘ పెద్దలు పులిమెల వెంకయ్య మాచర్ల పెదరామయ్య మాచర్ల దానయ్య కుక్కమూడి మరియదాసు, కుక్కమూడి ఏసోబు, మాచర్ల వసంత్ మాచర్ల బుజ్జి, మాచర్ల ఇస్రాయేలు, చిన్నలు, పెద్దలు స్త్రీల సమాజం తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జూలకంటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిన్న లింగయ్య

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, వెల్దుర్తి.18.4.2025 అనగా శుక్రవారం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు గంగనబోయిన చిన్న లింగయ్య ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.





## గుడ్ఫ్రైడే ప్రార్ధనలలో పాల్గొన్న క్రైస్తవ విశ్వాసాలు

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,ఏప్రిల్18,

పరిశుద్ధ శుభశుక్రవారం పెద్ద శుక్రవారం గుడ్ఫ్రైడే సందర్భంగా జరిగిన పరిశుద్ధ సిలువ మార్గంలో జ్ఞానపుర క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాగిన్నరాని బేతా జోసెఫ్ చెప్పారు,, రేవరెండ్ బిషప్ బాలశౌరి,ఫాదర్ జాన్ ప్రకాష్ ఆద్వర్యంలో పరిశుద్ధ సిలువమార్గం జరిగింది,, ఈ కార్యక్రమాలు యేసు క్రీస్తు పాత్రధారీ సిలువ మోస్తూ మొత్తం 14 స్థలాలు సిలువ మార్గాన్ని అనుకరించడం జరిగింది,,మధ్యాహ్నం సెయింట్ పీటర్స్ చర్చ్ లో బిషప్ ఉడుముల బాలా శౌరి మరియు ఫాదర్ జాన్ ప్రకాష్ గార్ల ఆధ్వర్యంలో వాక్య పరిచర్య మరియు దివ్య పూజబలి జరిగిందని బేతా జోసెఫ్ చెప్పారు,,

## బయనపల్లి వసంతోత్సవంలో చైర్మన్ కె కె చౌదరి.



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 19 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని కోడూరు మండలం, భయన పల్లి యువత ఆహ్వానం మేరకు శ్రీరామనవమి సందర్భంగా మొదలైన ఉత్సవాల లో భాగంగా చివరి రోజు నిర్వ హించుకునే శ్రీ కోదండ రామ స్వామి వారి వసం తోత్సవం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు..





## మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం లు చేయూత

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 18

మత సామరస్యానికి ప్రతీకగాముస్లింలు క్రైస్తవులుకు బాసట గా నిలవడం అభినందనీయం అని చింతలపూడి సిఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చింతలపూడి లో ఆర్ సి యం చర్చ్ ఫాదర్ మ్యాత్యు అధ్వర్యంలో మత విశ్వాసకులు ప్రార్థనలు చేస్తూ ముందుకి సాగారు.ఈ ర్యాలీలో ఫాదర్ మ్యాత్యు తదితరులు ప్రభు సిలువ ను మోస్తూ యేసు త్యాగాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ రహీమ్,ఎండీ జిలానీ,జమాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి, పాల్గొన్నారు



## ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలు.. ఉత్తర్వులు జారీ

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 19 జన సముద్రం న్యూస్

అమరావతి :-ఏపీలో విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది... హైకోర్టు ఆదేశాల మేరకు 2025-26 విద్యాసంవత్సరానికి పేద కుటుంబాల పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పించాలని పేర్కొంది. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం చేసే ఖర్చు ఆధారంగా వ్యయాన్ని అంచనా వేసేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. అది నిర్ణయించిన ఫీజును ప్రభుత్వమే భరించనుంది.



## టీడీపీ కార్యకర్త పప్పిరెడ్డి ఇరగం రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరం

**పప్పి రెడ్డి ఇరగం రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**

రామాపురం చిన్నసముద్రం న్యూస్ ఏప్రిల్ 18

రామాపురం మండలం కేంద్రంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన పప్పిరెడ్డి ఇరగం రెడ్డి రోడ్డు దాటుతుండగా రాయచోటి వైపు నుండి వస్తున్న కారు డీ కొనడం తో అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు టిడిపి నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డి పల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు. వారి వెంట లక్కడిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, చెన్నకేశవులు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్, కాంట్రాక్టర్ రాజు, మల్లి, హేమంత్, ఓబులేసు సయ్యద్ మసూద్ రామాపురం లక్కిరెడ్డిపల్లి మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

## గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ కి సెలెక్ట్ అయినా నల్లగుట్టపల్లి గంప రెడ్డి ప్రసాద్



రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బీసీ కాలనీ నల్లగుట్ట పల్లి కుచెందిన గంప నాగేంద్ర కుమారుడు గంప రెడ్డి ప్రసాద్ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ కి సెలెక్ట్ అవడం జరిగింది. ఈ నెలలో హైదరాబాదులో నిర్వహించినటువంటి కబడ్డీ సెలక్షన్లలో గంప రెడ్డి ప్రసాద్ చురుకుగా తనదైన శైలిలో ప్రతిభను కనబరచడంతో ఈ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ కి ఎన్నుకోవడం జరిగింది. గతంలో జమ్మూ కాశ్మీర్లో నిర్వహించిన జాతీయ కమిటీ పోటీలలో 2024 గాను ఆంధ్రప్రదేశ్ తరపున గోల్డ్ మెడల్ సాధించడం కూడా జరిగింది. కనుకఈ యొక్క కబడ్డీ ఆటని హర్యానా రాష్ట్రంలో ప్రపంచ దేశాల నుండి వచ్చినటువంటి ప్రతినిధులతో ఈ యొక్క ఆటను నిర్వహించడం జరుగుతుంది. అందులో రామాపురం మండలానికి చెందినటువంటి వ్యక్తి పాల్గొనడం మండల వాసులందరికీ ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా గ్రామ ప్రజలు మరియు తదితరులు ఈ యొక్క ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే భవిష్యత్తులో కూడా మరింత ప్రతిభను కనబరిచి జాతీయ జట్టుకు కూడా ఎన్నిక అవుతాడని ప్రజలు అంతా ఆశాభావం వ్యక్తం చేశారు.

## కందుకూరీ సాంస్కృతిక పురస్కారాన్ని అందుకున్న డాక్టర్,, వేమాలి త్రినాధ్

### కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు కందుల దుర్గేష్

జనసముద్రం న్యూస్,విజయవాడ,విశాఖపట్నం,ఏప్రిల్18,



అతి ప్రతిష్టాత్మకమైన కందుకూరీ సాంస్కృతిక నాటక పురస్కారాన్ని తాను అందుకోవడం తనకు ఎంతో సంతోషం గా ఉంది అని వీధి నాటికలు రంగస్థల నాటికలు దర్శకులు డాక్టర్ వేమాలి త్రినాధ్ చెప్పారు,,తాను ఈ పురస్కారాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ గారి చేతుల మీదుగా అందుకున్నాను అని చెప్పారు,, ఇంకా ఈ కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్మన్ శ్రీ గుమ్మడి గోపాల కృష్ణ గారు, ఏపీఎస్ఎఫ్టిసి ఎండీ హిమాంశ్ శుక్లా గారు,సెలెక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ బుర్రా సాయిమాధవ్ గారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,,



## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్ళిన కారంపూడి తెలుగు తమ్ముళ్లు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, కారంపూడి.తన అభిమాన నాయకుడు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిస్వార్ధపరుడు, ముక్కుసూటితనం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత సాధించుకున్న మహానేత. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలో పన్నినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా తను నమ్ముకున్న కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుతూ, తన కార్యకర్తల కోసం ఎంత దూరమైనా పోరాడే యోధుడు, ఎందులోను ఎక్కడ కూడా రాజీపడని ప్రజా నేత జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తమ అభిమాన నేతకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెళ్తున్నట్లు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా తన అభిమాన నాయకుడు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు వెళు న్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. టీడీపీ సీనియర్ మహిళా నాయకురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్నో నూతన వ్యాపార సంస్థలు మన రాష్ట్రానికి వచ్చి యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా మహిళలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమ సమాజంలో పూర్తి స్వేచ్ఛతో తమ హక్కులు పొందుతున్న ఘనత ఒక టీడీపీకి సాధ్యమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కి శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, కార్యకర్తలు బస్సుల్లో మాచర్ల తరలి వెళ్లారు.



## ఘనంగా ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఏప్రియల్ 18,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం లోని ఎంపిపిఎస్ పాఠశాల నందు పాఠశాల వర్షకోత్సవ వేడుకలు ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్.శివరామ హరి ప్రసాద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు చిన్నారులు ఆట పాఠ లు తో ను త్యాలు చేస్తూ అలరించారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యా యులు శివ రామ హరి ప్రసాద్, ఉపాధ్యాయని డిందురాణి, ఎస్ ఎమ్ సి చైర్మన్ శ్రీ మతి ముంగర్ల కళ్యాణి సభ్యులు, తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రోహం నడుమ జన్మదిన సంబరాలు.

### జై.. జేబీఆర్.. అంటూ జయజయ ధ్వానాలు

### భారీ గజమాలతో స్వాగత నీరాజనాలు.

### బారులు తీరిన అభిమానం.





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 18.మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మాచర్ల పట్టణంలో భారీ జన సంద్రోహం నడుమ అంబరాన్ని తాకాయి. ముందుగా శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి.., అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కిక్కిరిసినపోయిన రోడ్లు.., డీజే మోతలు.., అభిమానుల నృత్యాలు.., బారీ గజమాలలు నడుమ ర్యాలీ ఆలయం వద్ద నుంచి పట్టణ పురవీధులను కలుపుతూ బోటుమీద వివిఎన్ గార్డెన్ వరకు ఈ భారీ ర్యాలీ సాగింది. కనీవిని ఎరుగని రీతిలో భారీ ఏర్పాట్లు..!2024 సాధారణ ఎన్నికల్లో జూలకంటి ఘన విజయం సాధించిన తరువాత ఎమ్మెల్యే హెూదాలో జరిగిన జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు పండుగలా జరుపుకున్నారు. గత 10 రోజులుగా నియోజకవర్గం పరిధిలో అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం పొద్దుపోయిన తరువాత భారీ కేకులను కట్ చేసి.., బాణాసంచ కాల్చి ఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శుక్రవారం ఉదయం నుంచే కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీలో పాల్గొని.., బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. జై జేబీఆర్ అంటూ .. కేరింతలు కొడుతూ.., అభిమానాన్ని చాటుకున్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ లో నిమ్మకాలు, వివిధ రకాల పూలతో చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అలానే వడ్డె ఓబన్న విగ్రహం వద్ద గుమ్మడికామలతో.., మాచర్ల పార్క్ సెంటర్ వద్ద వివిధ రకాల పూలతో, బస్టాండ్ సెంటర్ వద్ద చెరుకు గడలతో, నెహ్రూనగర్ బోటుమీద బత్తాయి పండ్లతో ఏర్పాటు చేసిన భారీ గజమాలలు ఎమ్మెల్యే జూలకంటికి ఘన స్వాగతం పలికాయి. శుభాకాంక్షలు తెలిపేందకు బారులు..! అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూల నుంచి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిఎన్ గార్డెన్ వద్దకు చేరుకుని బారులు తీరారు. వేదిక పైన భారీ కేకులు కట్ చేసి.., బహుమతులు అందజేసి.., ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో ఫోటో దిగేందుకు పోటీ పడ్డారు. అనంతరం వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ విందు భోజనాలలో పాల్గొన్నారు. తనపై ఇంతటి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు చూపుతూ..,ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలను నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు, శ్రేణులు పర్యవేక్షించారు.

# నియోజకవర్గంలో శాశ్వత నీర సమస్య పరిష్కారానికి చర్యలు

### త్రాగునీటి పైపు లైన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



గాలివీడు జన సముద్రం న్యూస్ , ఏప్రిల్ 18:-రాయచోటి నియోజకవర్గం లో శాశ్వత నీటసమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం, గాలివీడు మండలం, వడ్లపల్లి కస్పా, నూలివీడు గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించబోయే పైపులైన్ నిర్మాణానికి టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మోటార్లు బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. నూలివీడు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామంలో తాగునీటి పైపుల నిర్మాణానికి నేడు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేయడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రధానం



పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్ , ఏప్రిల్ 18.

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక %ాఖదీ=% గ్రౌండ్ నందు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే జూలకంటి చేతులు మీదిగా శుక్రవారం బహుమతులు ప్రధానం జరిగింది. మొదటి విజేతగా నిలిచిన శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి క్రికెట్ టీం, అడిగొప్పల వారికి రూ. 50,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫిని ఎమ్మెల్యే జూలంకటి చేతులు మీదిగా అందుకున్నారు. అలానే రెండో విజేతగా నిలిచిన బీఎస్ఆర్ యూత్, మాచర్ల వారికి రూ. 30,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫి, మూడో విజేతగా డార్క్ నైట్స్, మాచర్ల వారు నిలవగా.. వారికి రూ.20,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫిని ఎమ్మెల్యే అందజేశారు. అలానే ట్రోర్నిలో బీఎస్ఆర్ యూత్ నుంచి మ్యాన్ ఆఫ్ ది సీరియస్ ప్లేయర్ నిలిచిన కృష్ణకు రూ. 3,016 విత్ ట్రోఫి, అడిగొప్పల టీం నుంచి బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ గా నలిచిన అశోక్ కు రూ. 2,016, బీఎస్ఆర్ యూత్ నుంచి బెస్ట్ బౌలర్ గా నిలిచిన సైదారావుకు రూ. 2,016 నగదు, విత్ ట్రోఫీలను ఎమ్మెల్యే అందజేశారు. తన జన్మదినాన్ని పురష్కరించుకుని యువతలో క్రీడా స్పూర్తిని నింపేందుకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీని విజయవంతంగా నిర్వహించి..,నగదు బహుమతులను ప్రకటించిన టీడీపీ యూవ నాయకులు గౌతమ్ రెడ్డి, అక్కిరెడ్డి, టీడీపీ నాయకులు దుర్గెంపూడి శశిభూషన్ రెడ్డి, బోయ వెంకటరామిరెడ్డిలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.



## ఎమ్మెల్యే జూలకంటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగేంద్ర



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, మాచర్ల..

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పదో వార్డు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



## ఎమ్మెల్యే జూలకంటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొమెర

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, మాచర్ల.మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.





## వెల్దుర్తిలో అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే జూలకంటి పుట్టినరోజు సంబరాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, వెల్దుర్తి:

మండల కేంద్రమైన వెల్దుర్తిలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన్నాన్ని పురష్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పెద్దఎత్తున తరలి వచ్చిన ప్రజలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ కేకులను కట్ చేసి.., ఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపారు. భారీ బాణాసంచా పేల్చి.., వేడుకలు చేసుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణి శోభారాణి, తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డిలు బ్రహ్మారెడ్డితో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద తరలి వచ్చిన అభిమానులకు కేక్ తినిపించి, అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే. ఈ వేడుకల్లో మాచర్ల నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కామసాని గంగిశెట్టి గారి భౌతికకాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18 రాయచోటి నియోజకవర్గం శెట్టివారిపల్లె గాలివీడు మండలం అన్నమయ్య జిల్లాశుక్రవారం రాయచోటి నియోజకవర్గం శెట్టివారిపల్లె లో కామసాని గంగిశెట్టి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి బౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## ఏపీ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ.ఇ.ఆర్.యు యూనియన్



పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 18.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి కి ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నూజివీడు నియోజకవర్గం లోని ఆగిరిపల్లి మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ శోభనాచల స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని మంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు చొప్పరపు సాంబశివ నాయుడు ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి రాధాకృష్ణ కార్యదర్శి ఉమాయున్ కోశాధికారి కోటేశ్వరరావు పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యజ్ఞ నారాయణ పొన్నెకంటి శ్రీనివాసచార్యులు యూనియన్ నాయకులు జక్కుల కృష్ణ, ఓబులాపురం రమాదేవి, ఆత్మకూరి కాశీ విశ్వనాథం తదితరులు హాజరై మంత్రి పార్థసారధికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రచురించిన పల్లె వార్త ప్రత్యేక సంచికను పార్థసారథి ఆవిష్కరించారు. అనంతరం సాంబశివ నాయుడు, రాధాకృష్ణులు,పిల్లియజ్ఞ నారాయణ,పొన్నెకంటి శ్రీనివాసాచారి, మంత్రివర్యులకు శాలువాతో సత్కరించి యూనియన్ జ్ఞాపికను అందజేశారు.



## కృష్ణవేణి కేసులో దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్ కు మెమో జారీ చేసిన కోర్ట్.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 18.గురజాల కోర్టు న్యాయమూర్తితో సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణి ఆవేదనదాచేపల్లి సి ఐ పొన్నూరు భాస్కర్ నన్ను ఇబ్బంది పెట్టారునిన్న సాయంత్రం హైదరాబాదులో 05:10 నిమిషాలకు నన్ను అదుపులోకి తీసుకున్నారు అక్కడి నుంచి దాచేపల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారురాత్రి తినడానికి నాకు ఆహారం కూడా ఏమి పెట్టలేదు.. మూడున్నరకి కొంత ఆహారం పెట్టారుమేము చెప్పినట్టు వినకపోతే సి ఐ భాస్కర్ కేసులు పెడతామని బెదిరించారునా భర్త రాజ్ కుమార్ పైన గంజాయి కేసు పెడతామని బెదిరించారు.నీ వల్ల దేశానికి ఏంటి ఉపయోగం అని సిఐ భాస్కర్ నన్ను వేధించాడునీకు ఎవరైనా డబ్బులు ఇస్తున్నారా అని టార్చర్ చేశారుఈ పోస్టులు వెనక పార్టీ నాయకులు ఎవరెవరు ఉన్నారో చెప్పమని ఇబ్బంది పెట్టారు పార్టీ నాయకుల పేర్లు చెప్పమనిబలవంతం చేశారుదీని వెనుక ఎవరూ లేరని న్యాయమూర్తి చెప్పిన కృష్ణవేణి పోలీసులు పైన కంప్లైంట్ ఇస్తావా అని అడిగిన న్యాయమూర్తి.. ఇస్తానని చెప్పిన కృష్ణా వేణిస్టేట్మెంట్ రికార్డ్ చేయాలని న్యాయమూర్తిని కోరిన కృష్ణవేణి తరఫున న్యాయవాదికృష్ణవేణి నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్న న్యాయమూర్తివాదన సందర్భంగా దాచేపల్లి స్టేషన్ గేట్లకు బేడిలతో తాళాలు వేసిన విజువల్స్ న్యాయమూర్తికి చూపించిన న్యాయవాది దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్ కు మెమో జారీ చేసిన కోర్ట్




## బరంపేటలో పేదలకు 2సెంట్లు స్థలం ఇవ్వాలి .. సీపిఐ పార్టీ

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, నర్సరావుపేట.

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని 34 వ వార్డు బరంపేట సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ సత్యనారాయణ రాజు మరియు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య మాట్లాడారు. ఈ శాఖ సమావేశానికి మహిళా సమైక్య కార్యదర్శి ఎస్ దేవి అధ్యక్షునిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటాల సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు అదే విధంగా బరంపేట లో పేదలకి 2 సెంట్లు స్థలము ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పైన సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు .ఈ సమావేశంలో కాలిక, అంకమ్మ ,స్వాతి, చాందిని, జ్యోతిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18: డిండి :-

యాసింగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకెపి,పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి శుక్రవారం దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి ఉన్నప్పుడు రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని,భూభారతితో అధికారులే రైతుల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించ బోతున్నారని అన్నారు. యాసంగి వరి ధాన్యాన్ని పండించిన రైతులు వ్యవసాయ మార్కెట్లో ఏ లాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వమిచ్చే మద్దతు ధరను పొందాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.దొడ్డు రకాన్ని మద్దతు ధరతో పాటు, సన్నధాన్యానికి కింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి రైతుబిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన నాయకుడని, రైతులకు మేలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో అత్యధిక నిధులను వ్యవసాయ రంగానికి కేటాయించారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, సీఈవో బాల్ రెడ్డి,మార్కెట్ మాజీ చైర్మన్ వెంకటయ్య గౌడ్, తాసిల్దార్ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి



రహేన,డిటిసిఎస్ శ్రీనివాస్ గౌడ్,ఏఈఓ మల్లీశ్వరి,మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్,గోవింద యాదవ్, మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్ రావు,సుమిత్ రెడ్డి,మేకల కాశన్న,పోలం లక్ష్మణ్,పోలా వెంకటేష్,నూకం వెంకటేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్,లక్పతి నాయక్,తేజు నాయక్, కొసిరెడ్డి రాజేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,బుషిపాక బాలయ్య,మల్లేష్, మాణిక్యమ్మ,ప్రవీణ్ రెడ్డి,కృష్ణ నాయక్,సర్వంనాయక్,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పగడరాయి గుట్ట స్వయం శంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవి పగడరాయి గుట్ట స్వయం శంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం మండే ఎండలను లెక్కచేయకుండా పగడారాయి గుట్టకు భక్తులు ప్రతి శుక్రవారం అదేవిధంగా భక్తులు స్వామి వారిని అనువణువునా నీరాజనాలతో ఘనంగా స్వాగతం పలుకుతున్నారు ప్రతివారం అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా దాతలు సహకారంతో ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల కులాహలం నరసింహస్వామి మాలలు ధరించిన స్వాములు ఈ అందమైన ప్రకృతి ప్రాంగణంలో స్వామి కొలువు తీరడం ఈ ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని వారు తెలియజేశారు చుట్టుపక్క గ్రామంలో వారికి అతి సమీపంగా ఉన్న అన్ని దారులు కలిసే విధంగా స్వామి వారు లక్ష్మీ నరసింహ పిలవడం ఎంతో గొప్ప భాగ్యమని వారు తెలియజేస్తున్నారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతిరోజు భక్తులు ఆలయానికి వస్తున్నారు అన్నదానం దాతలుగా అనేకమంది ముందుకు వస్తున్నారు . స్వామివారి మహిమలు అద్భుతాలు చూసి వారు అనేక రూపాలుగా సహకరిస్తున్నారు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు చేరా తీరుటకు ఆలయ ప్రాంగణంలో వసతులు ఏర్పాటు చేశారు పచ్చటి వాతావరణం స్వచ్ఛమైన గాలి నీరు ఉన్నాయని వారు తెలియజేసినారు అదే విధంగా భక్తులు ఆలయ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తమవంతుగా



సహాయ సహకారము అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పునుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడు తోడేటి నరసయ్య వీర్లపల్లి కోటేశ్వరావు నాగరాజు శంకరమ్మ రెడ్డి భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# వేలాల ఇసుక క్వారీ లో గంజాయి అమ్మకాలు,

## నిందితులను పట్టుకున్న జైపూర్ ఎస్సై శ్రీధర్

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 18:మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని వేలాల ఇసుక క్వారీ లో 1) సుందిల్ల సంపత్ తండ్రి పర్వతాలు,వయసు 23,కులం ఎస్ సి మాదిగ,కిష్టాపుర్ గ్రామం,జైపూర్ మండలం,2)దుర్గం సాయి కుమార్ తండ్రి కుమార్,21సంవత్సరాలు, ఎస్ సి నేతకాని, వేలాలా గ్రామం3) ప్యాగా శేఖర్ తండ్రి లింగయ్య,21సంవత్సరాలు, ఎస్ సి నేతకని, వేలాల గ్రామం,అనే వ్యక్తులు వేలాలలో గల ఇసుక క్వారీ లో గాంజాయి అమ్ముతుండగా జైపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జె శ్రీధర్ టీం చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుల వద్ద 500గ్రాముల గంజాయి దొరికిందని ,ఆసిఫాబాద్ కి మోటార్ సైకిల్ ల పై వెళ్లి గంజాయి తీసుకొచ్చి చిన్న చిన్న ప్యాకెట్ లు గా చేసి 500లకు ఒక ప్యాకెట్ చొప్పున అమ్ముతూ, నిందితులు గంజాయి సేవిస్తూ,ఇతర జల్సాలకు డబ్బులు ఖర్చు చేసేవారని జైపూర్ ఏ సి పి వెంకటేశ్వర్లు తెలిపారు.నిందితుల వద్ద టి ఎస్ 02 ఈ క్యు 5592, ఎ పి 012ఎం 1641 నంబర్ గల బైక్ లు,సెల్ ఫోన్లు దొరికాయని ఎస్ఐ ఎసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.గంజాయి అమ్మకం దారులను పట్టుకున్న ఎస్ఐ శ్రీధర్, టీం ను ఏసిపి వెంకటేశ్వర్లు అభినందించారు.గంజాయి,ఇతర మత్తు పదార్థాలు అమ్మిన,సేవించిన చట్ట ప్రకారం కఠిన శిక్షకు గురికావలసి వస్తుందని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.



# చింతలపూడి నియోజకవర్గం లో కూటమిలో కుమ్ములాటలు

జన సముద్ర న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 18లింగపాలెం మండలం లో బీజేపీ నాయకుల సమావేశం ప్రోటోకల్ పాటించడం లేదు అని వాపోతున్న బీజేపీ నాయకులుఏ గవర్నమెంట్ ఆఫీస్ కి వెళ్లిన మమల్ని పట్టించుకొనే వారే లేరు అంటున్న బీజేపీ కార్యకర్తలుకూటమి ప్రభుత్వం నెగ్గడానికి బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారు అలాంటివారికి మొన్న బీసీ లోన్లు రాసే టప్పుడు కనీసం పరిగణలోకి కూడా తీసుకోలేదుచింతలపూడి నియోజకవర్గం లో అసలు బీజేపీ ఉందా అని అనిపిస్తుందిదీనిపైన మేము మా బీజేపీ అధిష్టానానికి తీసుకుని వెళ్తాము అంటున్న బీజేపీ నాయకులుబిజెపి స్టేట్ కిసాన్ మోర్చా నెంబరు రాయంకుల చక్రదరరావు మాట్లాడుతూ...చింతలపూడి నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం తరుపున కొంతమంది అవకతవకలకు పాల్పడుతూ దందాలు చేస్తున్నారు లింగపాలెం మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ చలపతి ఇష్టరాజ్యం వ్యవహారిస్తున్నాడులింగపాలెం మండలంలో మట్టి దందా, సివిల్ సప్లై దందా,సీఎంర్ఫ్ కమిషన్ లు, పేదలకు ఇచ్చే లోన్లు మీద కమిషన్ లు, ఇలా అనేక దంధాలు చేస్తున్నాడుకూటమి ప్రభుత్వానికి అప్రదీష్ట తెస్తున్నాడుప్రజా సమస్యలు తీరుస్తారని కూటమి ప్రభుత్వానికి ఓటు వేస్తే సమస్యలు గాలికి వదిలేసి ప్రజలను దోచుకుంటున్నారులింగపాలెం మండలం లో కూటమి ప్రభుత్వానికి మండల పార్టీ ప్రెసిడెంట్ వలన బ్యాడ్ వచ్చిందిఈ అవినీతి దంధాలను ప్రజలోకి కూడా తీసుకుని వెళ్తాముచలపతి అవినీతి దందాలు చేస్తున్నాడు, బ్యాక్ బోన్ గా టీడీపీ రాష్ట్ర రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి (పెదబాబు) వున్నాడు కూటమి ప్రభుత్వం లో



దందాలు జరుగుతున్నాయి వీటిని సరి చేసుకోకపోతే భవిష్యత్ లో టీడీపీ కూటమి పార్టీ దెబ్బతింటుంది అని నేను ఈ మీడియా సమావేశం పెట్టాను.

## ఏపీ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ.ఇ.ఆర్.యు యూనియన్

నూజివీడు :-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి కి ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నూజివీడు నియోజకవర్గం లోని ఆగిరిపల్లి మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ శోభనాచల స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని మంత్రివర్యు లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు చొప్పరపు సాంబశివ నాయుడు ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి రాధాకృష్ణ కార్యదర్శి ఉమాయున్ కోశాధికారి కోటేశ్వరరావు పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యజ్ఞ నారాయణ పొన్నెకంటి శ్రీనివాసచార్యులు యూనియన్ నాయకులు జక్కుల కృష్ణ, ఓబులాపురం రమాదేవి, ఆత్మకూరి కాశీ విశ్వనాథం తదితరులు హాజరై మంత్రి పార్థసారధికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రచురించిన పల్లె వార్త ప్రత్యేక సంచికను పార్థసారథి ఆవిష్కరించారు. అనంతరం సాంబశివ నాయుడు, రాధాకృష్ణులు, పిల్లియజ్ఞ నారాయణ,పొన్నెకంటి శ్రీనివాసాచారి, మంత్రివర్యులకు శాలువాతో సత్కరించి యూనియన్ జ్ఞాపికను అందజేశారు.





## ఎమ్మెల్యే జూలకంటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాగంటి నరేష్.

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, మాచర్ల. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అడిగోప్పల వాస్తవ్యులైన యాగంటి నరేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి 19/04/2025 శనివారం పర్యటన వివరాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, మాచర్ల, వెల్దుర్తి.



మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉదయం గం౹౹ 07:00 ని౹౹ మాచర్ల పట్టణంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఏఈఎల్సి చర్చి వారి ఆధ్వర్యంలో జరిగే శాంతి ర్యాలీలో పాల్గొంటారు.ఉదయం గం౹౹ 10:00 ని౹౹ వినుకొండ పట్టణంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కీ.శే గంగినేని వెంకయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలిపింది.



## పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలుద తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 18:అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ,రూరల్ సీఐ కోరే కిషోర్ ,ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ ,వీణవంక ఎస్ఐ తోట తిరుపతి,ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు రామారావు పేర్కొన్నారు. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు.పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి, ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగ రాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



## ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**-యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు**

**-నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం**

**- అధికారుల చేతి వాటానికి ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం**

**- జిఎస్పీ ములుగు అధ్యక్షుడు పూనెం ప్రతాప్**

జన సముద్రం వెంకటాపురం ఏప్రిల్ 18:

ఏజెన్సీ ప్రాంత చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్, భూదందాలు పెచ్చు మీరిపోతున్నా అధికారులు సెటిల్మెంట్లు చేసుకొని జేబులు నింపుకుంటున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మండిపడ్డారు. గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం చర్ల మండల జిఎస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం వెంకటాపురంలో నిర్వహించగా ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురంలో ఎల్.టి.ఆర్ 1/70 కళ్లు గప్పేందుకు, గిరిజనేతరులు, ధనికవర్గాలు ప్రభుత్వ భూములను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపార దందా సాగిస్తున్న తీరు చర్చనీయాంశమైందన్నారు. మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, గిరిజనే తరులు రియల్ ఎస్టేట్ దందా యథేచ్ఛగా కొనసాగిస్తూ భారీ ఎత్తున భవన సముదాయాలు నిర్మిస్తున్నా, అధికార యంత్రాం గం మాత్రం మొక్కుబడి చర్యలకే పరిమితమవుతున్నాయని ఏజెన్సీ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు చేతివాటానికి అలవాటు పడి ఏజెన్సీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శులు సైతం అనుమతులు లేని భవనాలకు నోటీసులకు ఇవ్వడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని పూనెం ప్రతాప్ అన్నారు. రెవిన్యూ అధికారులు ఎల్.టి.ఆర్ 1/70 చట్టాలను ఆదివాసుల పైనే ప్రయోగిస్తూ గిరిజనేతరుకు వెసులు బాటు కల్పిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు పూర్తిస్థాయి లో విచారణ జరిపి గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అవుతోందని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇర్ప అరుణ్ కుమార్, కోరం బన్నీ, పూనెం రవి కిరణ్, ఇర్పా అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో మరుగుదొడ్లకు మోక్షం ఎప్పుడో...?

**-వేలాది భక్తుల అవసరాలను విస్మరిస్తున్న పాలకులు.**

**-జాతీయ మానవ హక్కుల కమిటీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్..**



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 18పవిత్రతకు ప్రతీకగా నిలిచిన కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనార్థం రోజూ వేలాది భక్తులు వస్తున్నారు.దిగువ కొండగట్టు లో వారికోసం నిర్మించబడిన మరుగుదొడ్లు మాత్రం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. ప్రభుత్వ ఖర్చుతో 15 ఏళ్ల క్రితం దిగువ కొండగట్టు లో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ ఇప్పుడు శ్మశాన నిశ్శబ్దంలో మూతపడి ఉంది. శుభ్రత లేదంటే వాడకంలో ఉండటం ఎలా?ఇది భక్తుల పుణ్యక్షేత్రమా? లేక పాలకుల నిర్లక్ష్యానికి ముద్దుబిడ్డలా? అనే ప్రశ్న ప్రతి భక్తుని మనసులో ఊసులేస్తోంది.ప్రభుత్వం నిర్మించింది... కానీ పాలన ఎవరెవరి చేతుల్లో?ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ సౌకర్యాన్ని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చూడాల్సిన వారు ఎవరూ పట్టించుకోలేదు. నిర్వహణ బాధ్యత ఎవరిది? ప్రజాధనాన్ని వృథా చేయడమే పాలకుల పని అయిందా?మూత్ర విసర్జనకూ చోటు లేదు... దేవాలయం పూర్ణంగా సందర్శకులతో కిటకిటలాడుతోంది, కానీ శౌచాలయం మాత్రం మూతపడ్డ గుడిలా ఉంది..! అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు భక్తులు.భగవంతుడిని దర్శించడం పుణ్యం, కానీ మూత్ర విసర్జన కోసం మదులి తిరగడం అవమానం అంటున్నారు.జాతీయ మానవ హక్కుల కమిటీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ ఆవేదనతో...ఇకనైనా అధికారులు మేల్కొనాలి. మూతపడిన మరుగుదొడ్లని వెంటనే మరమ్మతు చేసి భక్తుల వినియోగానికి అందుబాటులోకి తేవాలి. భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కూడా భక్తిసేవే అన్న విషయాన్ని పాలకులు మరవకూడదు.ప్రజా ధనంతో నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ ఎవరి బాధ్యత?15 ఏళ్లుగా పట్టించుకోకుండా వదిలేయడమే పాలనా?భక్తుల అవసరాలను విస్మరించడం ప్రజాసేవ ఎలా అవుతుంది.కొండగట్టు కీర్తికి మచ్చ వేస్తున్న ఈ నిర్లక్ష్యం పట్ల ఎవరైనా బాధ్యత వహిస్తారా? లేక ఈ ప్రశ్నలూ గాలిలో కలిసిపోయే లెక్కలా అని ఆవేదన వెలిబుచ్చారు..

# రైతు సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెలే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, తలకొండపల్లి పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తున్న రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా కొత్తరేషన్ కార్డులను త్వరలో అందజేయున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అజీమ్, తాళ్ళ రవీందర్, సంపత్ కుమార్, అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కండె పాండు రంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పూల మానయ్య, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ధనుంజయ, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, అప్పం శ్రీను, అబ్దుల్ ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎంగలి ప్రసాద్, పులి కంటి మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వక్స్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి



జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.వక్స్ సవరణ బిల్లుకు పార్లమెం ట్ ఆమోదం తెలిపి చట్టం చేయడాన్ని నిరసిస్తూ ఆమనగల్లు లో శుక్ర వారం ముస్లింలు భారీ నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు.పట్టణంలోని జామ మసీదులో నమాజ్ ముగిసిన అనంతరం జామియా మజీద్ అధ్యక్షులు మహమ్మద్ మాసూమ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీ బ్యానర్, ప్లకార్థులు జాతీయ జండాలతోపాటు నల్ల జండాలు పట్టుకొని మసీదు నుంచి శ్రీశైలం, హైదరాబాద్ జాతీయ రహదారి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ, వక్ఫ చాటని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు వక్ఫ సవరణ చట్టం రాజ్యాంగ వీ రుధమని ముస్లింల హక్కుల ను ముప్పుగ ఏర్పడే ఈ బిల్లుకు ప్రతీ పడిత సవరనల ఆలోచనలు మానుకోవాలినీ సూచించరూ మత స్వేచ్ఛను తిరస్కరెంచి రాజ్యంగా నిబంధనలను ఉలగెంచే వక్ఫ లక్ష్యలకు వీరుధమయిన అనెక వివక్షత గల నిబంధనలు. ఉనాయి అనా రు, భారత రాజ్యాంగ%శీ% ముస్లీం లకు కలిపిచిన హక్కులను మోదీ ప్రభుత్వం కళారస్తుందని పేర్కొనారుఅనంతరం మండల పరిషత్ కార్యాలయ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సిఐ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా మజీద్ అధ్యక్షులు గౌస్ మైనుద్దీన్, జానీ భాయ్, సయ్యద్, సయ్యద్ మీర్, మైనార్టీ సోదరులు నయీమ్, జహంగీర్, జబ్బార్, మసూద్ , రజాక్, అల్తాఫ్, ఎజాస్, ఖాదర్, హైమత్, జాంగిర్ అలీ, జావిద్, అఫ్జల్, అహ్మద్, ముజీబుర్రహ్మాన్, జహంగీర్ బాబా, అక్రమ్,, కుదుర్స్ , జాంగిర్, సోహెబ్,అన్వర్, బాబా, అలీమ్, అజీమ్, అజ్జు, కలీం, ఫరీద్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక మండల ప్రజలకు విజ్ఞప్తి



భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రేపు ఉదయం 10 గంటలకు పినపాక మండలం లోని ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ జివిఆర్ ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లుగా తెలియచేయడమైనది. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులో గౌరవనీయులైన పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారు మరియు తహసీల్దార్ అద్దంకి నరేష్ గారు పాల్గొనున్నారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిది. కావున జివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఈ సమావేశానికి మండలంలోని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటున్నాం. ఇట్లు గొడిశాల రామనాథం కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు.




## ఆంధ్ర బెల్లంచాయ్ లోగోను ఆవిష్కరించి, దినేష్ ను అభినందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18: డిండి :-

తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి చెందిన పున్న దినేష్ నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న ఆంధ్ర బెల్లంఛాయ్ వాల్ పోస్టర్ను ఆరాష్ట్ర కార్మికశాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో వారి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు.ఈ శుభ సందర్భంగా ఆంధ్రచాయ్ ఫ్రాంచెస్ పున్న దినేష్ ను మంత్రివర్యులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని, సొంతంగా వ్యాపార రంగంలో రాణించి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేష్ నేత,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**బీజేపీ నాయకులు గంగిశెట్టి రాజు**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 18



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అయిన అద్దంకి దయాకర్ భారత ప్రధాని మోదీజీ మరియు హోం శాఖ మాత్యులు అమిత్షా ని కేడీలు అంటూ దూషించటాన్ని బీజేపీ నాయకులు గంగిశెట్టి రాజు తీవ్రంగా ఖండించారు.. కాంగ్రెస్ పాలన కుటుంబ పాలన వారు దేశానికి సేవ చేసినట్టు నటిస్తూ ఇక్కడి సొమ్మును విదేశాల్లో దాచుకుంటూ ఓటు బ్యాంకు రాజకీయం కోసం, కొన్ని మతాల సంతుష్టీకరణ కోసం వక్ఫ బోర్డు లాంటివి స్థాపించి భారత్ ఇస్లామిక్ దేశంగా మార్చాలనే కుట్ర చేస్తున్న విదేశీయులు సోనియా రాహుల్ గాంధీలు.. విదేశీయుల తో చేతులు కలిపి ఈ రోజు భారత్ ను అస్థిర పరచాలనే కుట్ర చేస్తున్నదని మీరు అన్న మాటలను వెనక్కి తీసుకొని బేషరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..



## ఎల్లమ్మ పండుగకు హాజరైన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.18)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలో పెద్ద పలుగు తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ ఇంటి వద్ద ఎల్లమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి పండగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం బొక్క జైపాల్ రెడ్డికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బుచ్లు నాయక్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బీబీనగర్ మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతిరెడ్డి శ్రీనువస్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,జక్కి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ప్రింట్ మీడియా సహాయ కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.18)
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ ప్రింట్ మీడియా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్ జాకీర్ ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.గురువారం రోజున జరిగిన పట్టణ ప్రింట్ మీడియా నూతన పట్టణ కమిటీలో పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ జాకీర్ ని సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం రోజున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి జర్నలిస్టుల సమస్యల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తా చేస్తానని,పట్టణ నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి జాకీర్ ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్



ఎండి.అవేస్ చిస్తీ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్,ఎండి ఆబిద్ అలీ,ఎండి మజ్జహర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవహారం నిర్వహించిన ముష్టికుంట్ల గ్రామ ముస్లిములు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, శుక్రవారం, ఏప్రిల్ 18:
బోనకల్ మండలంలోని ముష్టికుంట గ్రామం లో గ్రామంలోని ముస్లిం సోదరులు శుక్రవారం జుమ్మా నవాజ్ తర్వాత కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ బోర్డు చట్టానికి నిరసనగా ఖమ్మం టు బోనకల్ మెయిన్ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రఫీ, ఇలియాజ్, రంజాన్, షాజహాన్, ముస్తఫా, సుకూర్, అబ్దుల్, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ పెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చేర్చడాన్ని తీవ్రంగా తప్పు పట్టిన టి పి సి సి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీఎండిఅజిత్ పాష



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవి:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐడిసి మాజీ డైరెక్టర్ సామల శివారెడ్డి మరియు టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజిత్ బాషా మాట్లాడుతూ కక్ష సాధింపులతోనే కాంగ్రెస్ అగ్ర నేతల పై కేసులు అక్రమ కేసులతో గాంధీల కుటుంబాన్ని లొంగదీసుకోవాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారు దేశం కోసం ప్రాణాలను లెక్కచేయని గాంధీ కుటుంబం తప్పుడు కేసులు బెదిరేది లేదు ప్రజల కోసం పోరాటం ఆపేది లేదు ప్లాకార్డుల నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర దర్యాప్తు సంస్థల వాడుకుంటున్న బిజెపి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని మోదీ హోం మంత్రి అమిత్ భాష ఇద్దరు కలిసి కక్ష సాధింపు చర్యగా నేషనల్ హెరాల్డ్ కేసు లో సోనియాగాంధీ రాహుల్ గాంధీ గార్లను వారిపై పెట్టిన తప్పుడుకేసులను వెంటనే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కులమల్లయ్య సమ్మెట సుబ్బరాజు అబ్దుల్ మజీద్ భాయ్ బొడ్డు గోవిందరావు ముషం సత్యనారాయణ పాశం రామరాజు కోల మట్టయ్య రామ్మూర్తి బంటు సైదులు బెంజిమెన్ మూడో వార్డు ఇంచార్జ్ గంజి శివ నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దాతలు

### -దాతల సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.18) జనసముద్రం న్యూస్
భువనగిరి మండలం కునూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఆకాల మరణం చెందిన కీర్తి శేషులు తాళ్లపల్లి నర్సింహా గౌడ్ వారి కుటుంబం రోజు వారి పని చేస్తేనే కుటుంబం పోషణ జరిగింది.వారిది నిరుపేద కుటుంబం అర్థికంగా లేనందున కీర్తి శేషులు తాళ్లపల్లి నర్సింహ దశదిన కర్మ కార్యక్రమంలో ఖర్చులకు గాను సహాయం చేయమని బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ కి సమాచారం ఇవ్వగా పెదకుటుంబానికి సహాయం చేయాలని ఉద్దేశ్యంతో కొందరికి సమాచారం పంపిన వెంటనే కొంత మంది మంచి మనసు ఉన్నటువంటి వారు మానవత్వంతో ముందుకు వచ్చి రూ.16000/- వేల రూపాయల అర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబానికి శుక్రవారం రోజున గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్,వడి మహేష్,ముల్లె వెంకట్రావు,పాశం స్వామిల చేతుల మీదుగా వారి కుటుంబం సభ్యులకు అందచేయడం జరిగింది.ఆర్థిక సహాయం చేసిన దాతలు



మాటూరు సత్యనారాయణ 5000,వడి వెంకటేష్ 1500,బుగ్గ సురేష్ కుమార్ 1000,బుగ్గ శంకర్ 1000,నుచ్చు వెంకటేష్ 1000,నుచ్చు చిన్న మల్లేష్,1000,నుచ్చు పోషయ్య 1000,వడి శంకర్ 500,పాశం శ్రీధర్ 500,పాశం నర్సింహులు 500,వడి తిరుపతి 500,ఎండి కాజా 500,పసల జోసెప్ 500,డి.సత్యనారాయణ 500,ముల్లె మహేష్ 500,బుగ్గ రాజు 500,ముల్లె చందర్ రావు 1000 రూపాయల ఆర్థిక సహాయం తదితరులు చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ,ఏప్రిల్, 19(జనసముద్రం న్యూస్)
వెల్దండ మండలు నారాయణ పూర్ గ్రామానికి చెందిన బాణావత్ శంకర్ నాయక్ కూతురు లీలభాను ప్రియా విహాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ అంజి నాయక్, తారసింగ్ నాయక్, శ్రీను నాయక్,లక్ష్మీపతి నాయక్,భుజంగం, లచ్చిరాం నాయక్, బాలు నాయక్, సతీష్, సుమన్ నాయక్, శ్రీను నాయక్, బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు

## పంజాల రామాంజనేయులు గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.18) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల స్వరూప - రామాంజనేయులు గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హెూలియా దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,నాయకులు నారగోని మహేష్,పంజాల సత్తయ్య గౌడ్,మహేష్ పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

### ప్రమాద ప్రాంతాలలో రంబుల్ స్ట్రిప్స్, రేడియమ్ స్టిక్కర్లు ఏర్పాటు

హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్
జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 18
హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాలను ప్రమాదాలు కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, అలాంటి ప్రదేశాలలో వాహనదారులు చాలా ప్రమాదంగా ఉండాలని ఏసీపీ శ్రీనివాస్ జి సూచించారు. ఇందులో భాగంగా శనివారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రమాద ప్రాంతాలను గుర్తించి అట్టి ప్రదేశాలలో ప్రమాద సూచికలతో పాటు ప్రమాద ప్రాంతాలను గుర్తించే వీలుగా రహదారులపై రేడియమ్ స్టిక్కర్లు అంటించడం జరిగింది.
అదేవిధంగా తుమ్మనపల్లి, కేశవపట్నం గ్రామాలలో పలు రహదారి భద్రతా చర్యలను చేపట్టామని అన్నారు. ప్రమాదాలు సంభవించే ప్రమాద ప్రాంతాలుగా గుర్తించిన చోట్ల వద్ద మోటారు





వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలకు ప్రమాద సూచనలు ఇవ్వాలన్న ఉద్దేశంతో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.
మా రహదారి భద్రతా బృందం నిరంతరంగా ఈ ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, తీసుకున్న చర్యల ప్రభావాన్ని గమనిస్తూ ఉంటుంది. అవసరమైతే మరిన్ని మెరుగుదలల దిశగా చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.
ఇది ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ వెంకట్ గౌడ్ తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అల్లెపు కృష్ణ అరెస్ట్.

**- 48 గంటల వ్యవధిలో దొంగతనాన్ని చేధించిన జమ్మికుంట పోలీసులు.**
**- 3.5 తులాల బంగారం స్వాధీనంలి**

జనసముద్రం జమ్మికుంట
(టౌన్) న్యూస్ ప్రతినిధి:18 ఏప్రిల్
తేదీ:18-4-2025 న హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జీ అటెన్షన్ డైవర్షన్ కేసుల గురించి వివరిస్తూ ఈ మధ్య జరిగిన తేది: 15-04-2025 రోజున ఉదయం 09:00 గంటలకు అల్లెపురెడ్డి కమలమ్మ భర్త కొమురెడ్డి కలిసి తనకు ఆరోగ్యం బాగోలేనందున జమ్మికుంటలోని వరుణ్ సాయి ఆసుపత్రికి వెళ్ళినారు. ఆసుపత్రిలో డాక్టర్ లేనందున తను, తన భర్త ఇద్దరు కలిసి ఇంట్లో సామాన్లు తీసుకుందాం అని కొండూరి కాంప్లెక్స్ దగ్గరికి వెళ్ళి అక్కడ మెట్ల మీద కూర్చున్నారు. వీరు కూర్చున్న వద్దకు అల్లెపు కృష్ణ తండ్రి వెంకటయ్య, వయసు:47 సంవత్సరాలు అను అతను అమ్మ నేను కనపర్తి కార్యదర్శిని మీ ఇద్దరికి 4000 /- పెన్షన్ పెట్టిస్తా, మీ ఇద్దరివి ఆధార్ కార్డు జిరాక్స్ లు కావాలి అని అన్నాడు. ఉదయం పూట మీ ఇంటకి వెళ్తే మీరు ఎవరు లేరు.
మళ్ళీ ఇప్పుడు ఇక్కడ కనబడ్డారు అని అన్నాడు. అతని మాటలు నమ్మి అతని భార్యని అక్కడి కూర్చోపెట్టి ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకురావడానికి వెళ్ళినాడు.
తన భర్త వెళ్లినాక అల్లెపు కృష్ణ ఐసిఐసిఐ బ్యాంకు ముందు తీసుకుని వెళ్ళి అక్కడ కూర్చొబెట్టి, అమ్మ నీ ఫోటో తీయాలి కావున నీ ఒంటి మీద బంగారం ఉండకూడదు అని మాయమాటలు చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు





పుస్తెలతాడు గొలుసు తీసుకుని, రేషన్ కార్డు పత్రాల కోసం 40 రూపాయలు ఇచ్చి మళ్ళీ వస్తా అని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు.
బంగారం విలువ అందాద 80,000/- రూ ఉంటుంది. బయటికి వెళ్ళేటప్పుడు ఒంటరి మహిళలు , వృద్ధులు ఇలా పెన్షన్ ఇస్తా అంటే నమ్మకూడదని అలాగే తెలియని వారితో తమ వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని అలాగే అనుమానితులు పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వృద్ధాప్య తల్లిదండ్రుల పిల్లలు తల్లిదండ్రుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, నిందితుడైన అల్లెపుకృష్ణ తండ్రి వెంకటయ్య అను అతనిని జమ్మికుంట పోలీసులైన సీఐ వరగంటి రవి పోలీస్ సిబ్బంది యన్.మోహన్ ,జి. సదయ్య , అబ్దుల్ ఖదీర్ , వి.శ్రీకాంత్ తదితరులు 48 గంటలలో పట్టుకోవడం జరిగింది. ఇతని దగ్గర నుండి జమ్మికుంట లోని రెండు తులాల బంగారం మరియు హైదరాబాద్ పీఎస్ లో తులం నర బంగారం రికవరీ చేయడం జరిగింది.
ఇతనిపై జమ్మికుంటలో 3 కేసులు, హుజురాబాద్ లో 3 కేసులు, కరీంనగర్ లో 10 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు నమోదు అయ్యాయి.
ఇతను గతంలో రెండుసార్లు పిడి యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినాడు అని హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జీ తెలియజేసినారు.
అల్లెపు కృష్ణ ఏ గ్రామానికి వెళ్ళినా ఆ గ్రామం యొక్క మహిళలతో ఆ గ్రామం యొక్క పంచాయతీ కార్యదర్శి అని చెప్పి వారికి పెన్షన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వారి దగ్గర నుండి మంగళసూత్రం మరియు నల్లపూసలు లాంటి బంగారు వస్తువులు ఫోటో కి అడ్డు వస్తాయని చెప్పి మళ్లీ ఇస్తానని తన దగ్గర ఉంచుకొని అక్కడ నుండి వెళ్లిపోతాడు కాబట్టి దయచేసి ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు మీ వద్దకు వచ్చి మీకు పింఛన్ ఇప్పిస్తాను లేదంటే గవర్నమెంట్ సంక్షేమ పథకాలు ఇస్తాను అంటే నమ్మి మీ దగ్గర వస్తువులు ఎవరికి ఇవ్వకూడదు అని పోలీసులు సూచించారు.

## వక్ఫ్ చట్టం కు వ్యతిరేకంగా భద్రాద్రిలోకధం త్రొక్కిన ముస్లిం సమాజం.

జనసముద్రం ఏప్రిల్ 18
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ చట్టం బిల్లు సవరణ వ్యతిరేకిస్తూ అన్ని మసీద్ కమిటీల ఆధ్వర్యంలో భద్రాచలంలో ముస్లిం సోదరులు కదం తొక్కారు.
భద్రాచలం, దుమ్ముగూడెం, చెర్ల,వెంకటాపురం, వాజేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు భద్రాచలం తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు.
ముస్లిం సోదరులు తలపెట్టిన ఈ ర్యాలీకి భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. సిపిఎం,టిఆర్ఎస్ నాయకులు కూడా తమ మద్దతు తెలిపారు.
కొత్త వక్ఫ్ చట్టం సవరణపై కేంద్రం వైఖరి నశించాలని, హిందూ,ముస్లిం, క్రిస్టియన్ల ఐక్యత వర్ధిల్లాలని, సవరణ బిల్లును వెంటనే రద్దు



చేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భద్రగిరి మారు మ్రోగేల ముక్తకంఠంతో నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ గారి రాజ్యాంగానికి కూడా తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులకు వ్యతిరేక చట్టాలు తీసుకురావటం జరుగుతోందని విమర్శించారు. అందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా ఉన్న ఒక చట్టాన్ని కూడా సవరించి ఈ దేశంలో వారికున్న తొమ్మిది లక్షల ఎకరాల భూములను లాక్కునే విధంగా పార్లమెంటులో బిల్లు పాస్ చేయడం జరిగిందని, ఇది ముస్లింల చట్టాన్ని హరించే విధంగా ఉందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని పార్టీలు కూడా ముస్లింలకు మద్దతు ఇస్తున్నాయని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్లా షఫీ, అలీ పాషా, అజీమ్, జిందా, సుకూర్, మస్తాన్,అక్బర్, అలీమ్ ఖాన్, రహీం,జాకీర్, ఖాదర్ లతోపాటు దుమ్మగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మాజీ ప్రధాని ఇంద్రా గాంధీ విగ్రహానికి స్థల పరిశీలన...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్



ఆధ్వర్యంలో స్థానిక (చెరువు) ఊర కుంటా పరిధిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి "ఇంద్రా గాంధీ" విగ్రహ ప్రతిష్టకు ఈరోజు స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ అతి త్వరలో దానికి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుబోతుల రాంమ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, కడియాల వెంకట్రామయ్య, పుల్లూరి బాలరాజు, చెరుకుపల్లి రవి,పేరెల్లి నరసయ్య, సీతారాములు, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రాంమ్మూర్తి, బొమ్మ కంటి రాంబాబు, సపవట్ రాందాస్, పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, బోద సాయి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, మాదారపు వీరేందర్, బాదావత్ వెంకన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు

- సోనియా గాంధీ పై,రాహుల్ గాంధీ పై అక్రమంగా ఛార్జ్ షీట్
- బీజేపీ కావాలనే కుట్ర పూరిత చర్యలు
- జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు
- ఎన్ ఎస్ యు ఐ నాయకులు



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అయిన సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఈడీ కేసులు పెట్టి చార్జిషీట్ నమోదు చేసినందుకు నిరసనగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జన్నారం మండల మరియు లియూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలపడం జరిగింది.

